రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రవీణ్(ఫైల్)

జైపూర్, సెప్టెంబర్ 28: జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇందారం వద్ద శుక్రవారం రాత్రి రోడ్డు దాటుతున్న బర్రెలను ద్విచక్రవాహనంతో ఢీకొని సిర్ర ప్రవీణ్ (25) అక్కడికక్కడే మృతిచెందగా అతని స్నేహితుడు అజయ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అదనపు ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన ప్రవీణ్ అతని స్నేహితుడు తిమ్మాపూర్‌కు చెందిన అజయ్‌తో కలిసి బైక్‌పై మంచిర్యాలలోని బంధువుల ఇళ్లకు వెళ్లారు. తిరిగి కరీంనగర్ వెళ్తున్న క్రమంలో శుక్రవారం రాత్రి 11:30 గంటల సమయంలో ఇందారం ఫ్లైఓవర్ వంతెన సమీపంలో రోడ్డు దాటుతుండగా అడ్డుగా వచ్చిన బర్రెలను ఢీకొని ప్రవీణ్ అక్కడికక్కడే మృతిచెందాడు. అజయ్‌కి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు అజయ్‌ను గోదావరిఖని దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ తరలించినట్లు తెలిపారు. మృతుడి అన్న సిర్ర నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

B.Ed. (Admissions)
Few Management seats are available with affordable Fee at
Alexander B.Ed.College
Urdu, English, Telugu Medium in Mugdumpur, Karimnagar.
Cell: 86887 63015, 81794 85260

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
WP. NO. 32253 OF 2023

BETWEEN:
Smt. Malyala @ Pettam Bhulaxami, W/o. Malyala Suresh, Aged about 28 Years, Occ: Housewife, R/o. 2-155, Ellaram Village, Laxettipet Mandal, Mancherial District, Telangana. ...Petitioners

AND

1. Smt. Pettam Posakka & Posamma, W/o. Late Pettam Shankaraiah, Aged about 57 Years, Occ: Housewife, R/o. Q.No. D-1318, Shirke Colony, Naspur, CCC, Mancheial, Telangana. N/o. H.No. 3-172, Jenda Venkatapoor Village, Laxettipet Mandal, Mancherial District, Telangana.
2. Pettam Harish Varma, S/o. Late Pettam Shankaraiah, Aged about 27 Years, Occ: Singareni Employee, R/o. Q.No. D-1318, Shirke Colony, Naspur, CCC, Mancheial, Telangana. N/o. H.No. 3-172, Jenda Venkatapoor Village, Laxettipet Mandal, Mancherial District, Telangana.

...Respondent No. 1 & 2

NOTICE

Take Notice that above named Petitioner filed writ petition for aggrieved by the award obtained before the Lok Adalat vide OS No. 39 of 2021, Dated 01-11-2022, on the file of Hon'ble Junior Civil Judge Cum Judicial Magistrate of First Class at Luxettipet. And seeking the quashing of proceedings and the said writ petition is posted on 29-10-2024 for appearance. You are, therefore, hereby directed to appear before the Honourable Court on the above date at 10.30 AM either in person or through your counsel, failing which the matter will be decided by the Honourable Court in your absence as per law.

//BY THE ORDER OF THE HONOURABLE COURT//
Sd/- K.RAJASHEKAR, Advocate
#6-3-249/2/307, Flat No. 307, Gayatri Apartments, Road No. 1, Banjara Hills, Hyderabad-500 034, krsadvocates@gmail.com,
Mob.No. +91 7273994999.

నమస్తే తెలంగాణ CLASSIFIED
BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All
WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ప్రతి ఉద్యోగికీ బదిలీలు తప్పనిసరి

మండల వ్యవసాయ అధికారిని, ఏఈవోలను సన్మానిస్తున్న డీలర్లు

హాజీపూర్, సెప్టెంబర్ 28 : ప్రతి ఉద్యోగికీ బదిలీలు సహజమేనని వ్యవసాయ శాఖ మంచిర్యాల డివిజనల్ అధికారి సురేఖ అన్నారు. శనివారం మండలంలోని గుడిపేట రైతు వేదికలో ఇటీవల బదిలీ అయిన అధికారులకు మండల ఫెర్టిలైజర్ డీలర్స్ ఏర్పాటు చేసిన మండల వ్యవసాయ శాఖ అధికారుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. బదిలీ అయిన ఏవో మార్గం రజిత, ఏఈవోలో సైండ్ల కనుకరాజు, శ్రీనిఖను ఫెర్టిలైజర్ డీలర్స్ అసోషియేషన్ సభ్యులు సన్మానించారు. బదిలీపై వచ్చిన వ్యవసాయ అధికారి కృష్ణ, ఏఈవోలు కొమురయ్య, ప్రసన్నను సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి ఏవో అంజిత్‌కుమార్, లక్షెట్టిపేట ఏవో, కాసిపేట ఏవో, మండలంలోని ఏఈవోలు, డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ రావ్, ప్రవీణ్, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

పత్తి, వరి పంటల పరిశీలన

జన్నారం, సెప్టెంబర్ 28 : మండలంలోని బాదంపెల్లిలో రైతులు సాగు చేస్తున్న పత్తి, వరి పంటలను మండల వ్యవసాయ శాఖ అధికారి కస్తూరి సంగీత పరిశీలించారు. పత్తి, వరిలో సుడిదోమ నివారణకు బ్యుప్రోఫెజిన్ లేద పైమెట్రోజిన్, మొగిపురుగు, ఆకుముడత పురుగులకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్, తెల్లదోమ, పచ్చదోమలకు టైయ్యాసోఫాస్, రసంపీల్చే పురుగులకు నోవాలురాన్ మందులను పిచికారీ పంటలను రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి మల్యాల త్రిసంధ్య, రైతులు లచ్చన్న, ఎస్ రాజన్న, ఎం కళవ్వ పాల్గొన్నారు.

మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలి

లక్షెట్టిపేట,సెప్టెంబర్ 28: మాదిగలకు ప్రభుత్వం 12శాతం రిజర్వేషన్ కల్పించాలని మాదిగల జేఏసీ వ్యవస్థాపకుడు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాదిగలకు రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ పిడిమర్తి రవి జిల్లాల వారీగా చేపట్టిన యాత్ర శనివారం పట్టణంకు చేరుకున్నది. స్థానిక ఊట్కూర్ చౌరస్తాలో అంబేద్కర్ చిత్రపటానికి ఆయన పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడపట్ల దుబ్బన్న, కొల్లూరి రవి, దర్శనాల నవీన్‌కుమార్, అడ్లూరి కాంతారావు, చిప్పకుర్తి నాగరాజు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులు ఆర్థికంగా ఎదగాలి

లక్షెట్టిపేట,సెప్టెంబర్ 28: గౌడకులస్తులు ఆర్థికంగా ఎదగడమే మన ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని లక్షెట్టిపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం అన్నారు. పట్టణ మున్సిపాలిటీలోని ఇటిక్యాల చెరువు కట్టపై ఇరువైపుల ఈత మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్, కౌన్సిలర్లు సురేశ్‌నాయక్, గడికొప్పల ఉమాదేవి, పీఏసీఎస్ చైర్మన్ కాంతయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలి

వేమనపల్లి, సెప్టెంబరు 28 : గ్రామాల్లో ప్రతి రోజూ పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలని డీపీవో వెంకటేశ్వర్‌రావు సూచించారు. శనివారం మండలంలోని నీల్వాయిలో పర్యటించి పారిశుధ్యపనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కిరాణా దుకాణాదారులకు ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

అచ్చలాపూర్ వేద పండితుడికి అరుదైన గౌరవం

తాండూర్, సెప్టెంబర్ 28 : ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం పట్టణంలో జరుగుతున్న ప్రపంచ వ్యాప్త వాల్మీకి రామాయణ మహా సదస్సులో మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం అచ్చలాపూర్ గ్రామానికి చెందిన వేద పండితులు అప్పాల శ్యాంప్రణీత్‌శర్మ పాల్గొని రామాయణంలో పలు విధాలైన యజ్ఞాల (శ్రౌతయజ్ఞాలు) గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయనను నిర్వాహకులు రామనారాయణం, ఆలయ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రణీత్ శర్మను ఘనంగా సత్కరించారు.

కొనసాగుతున్న ఊర చెరువు హద్దు సర్వే

మందమర్రి, సెప్టెంబర్ 28 : మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి ఊర చెరువు హద్దులపై సాగునీటి పారుదల శాఖ, రెవెన్యూ అధికారులు చేపట్టిన సర్వే శని వారం కూడా కొనసాగింది. సాగునీటి పారుదల శాఖ డీఈ శారద, రెవెన్యూ ఆ గణపతి రాథోడ్ మాట్లాడుతూ సోమవారం కూడా సర్వే కొనసాగుతుందని తెలిపారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

మందమర్రి రూరల్, సెప్టెంబర్ 28: మండలంలోని ఆదర్శ (మోడల్) పాఠశాలకు చెందిన 8, 9వ తరగతికి చెందిన ఈ.మణిదీప్, బీ. కార్తికేయన్ జూనియర్స్ తంగ్-త మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఎంపికయ్యారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సారా తస్లిమ్ తెలిపారు. అక్టోబర్ 5వ తేదీ నుంచి 7వ తేదీ మూడు రోజుల పాటు మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన

తాండూర్, సెప్టెంబర్ 28 : తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి ఆదేశాలతో శనివారం తాండూర్, మాదారం పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఎస్ ఐలు కిరణ్‌కుమార్, సౌజన్య ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమావళిపై బోయపల్లిలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పశువులను రోడ్లపైకి వద్దలద్దని తెలిపారు. ప్రమాదాలు జరిగితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

బ్యాడ్మింటన్ పోటీలో ప్రతిభ

నస్పూర్, సెప్టెంబరు 28 : సికింద్రాబాద్‌లోని ఆర్ఆర్‌సీలో ఈ నెల 24 నుంచి 28 వరకు జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో అండర్-17 విభాగంలో మంచిర్యాలకు చెందిన అనన్య మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించింది. అనన్యను ఉమ్మడి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, చైర్మన్ ముఖేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు వాసు, మీనారెడ్డి, సత్యపాల్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, సభ్యులు రాజలింగు, లక్ష్మీనారాయణ అభినందించారు.

శ్రీరాంపూర్‌లో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 28 : శ్రీరాంపూర్ కాలనీ, ఆర్కే 6 గుడిసెల్లో శనివారం సాయంత్రం పోలీసులు నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు. ఎస్ఐ సంతోష్ ఆధ్వర్యంలో ఇంటింటా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పాత నేరస్తులను పరిశీలించి, గంజాయి సేవించే వారిని లక్ష్యంగా చేసుకొని నార్కొటిక్ డాగ్స్‌తో వారి ఇండ్లలో పరిసర ప్రాంతాలు, గంజాయి సేవించడానికి అవకాశాలు ఉన్న ప్రాంతాలను గుర్తించేందుకు తనిఖీలు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అనుమానితులు సంచరిస్తే పోలీసులకు లేదా 100 నంబర్‌కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

మత్తు పదార్థాలకు బానిస కావద్దు

నెన్నెల,సెప్టెంబర్28: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని వాటికి బానిస కావద్దని బెల్లంపల్లి రూరల్ సీఐ అప్జలొద్దీన్ సూచించారు. శనివారం మండలంలోని శ్రావణ్‌పల్లిలో కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా మత్తు పదార్థాలతో కలిగే నష్టాలను వివరించారు. సైబర్ క్రైమ్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అంతకు ముందు గ్రామంలో గంజాయి కోసం డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు. 20 లీటర్ల గుడుంబా,150 లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌లు ప్రసాద్, రమేశ్, మహేందర్, సిబ్బంది ఉన్నారు.

పోరాటయోధుడు భగత్‌సింగ్

- జయంతి వేడుకల్లో వక్తలు

చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 28: దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని జయంతి వేడుకల్లో వక్తలు అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లింగం రవి, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకల రాజేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, తదితరులున్నారు.

భగత్ సింగ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

వాంకిడి, సెప్టెంబర్ 28: భగత్ సింగ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గేడం టీకానంద్ అన్నారు. శనివారం వాంకిడి మండలం బెండార గ్రామ సమీపంలోని మోడల్ డిగ్రీ కళాశాలలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాపిడి శ్రావణి, నిఖిల్, తిరుపతి, శ్రావణి, ఆశ్లేష విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో..

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 28: జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల నాయకులు భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు టీకానంద్, కార్తిక్, దుర్గం దినకర్, రాజేందర్, మాలశ్రీ, శ్రావణి, నిఖిల్, చిట్టి తదితరులు ఉన్నారు.

నైపుణ్యతను పెంపొందించుకోవాలి

- విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్‌కుమార్

మాట్లాడుతున్న ఎస్ఈ శ్రావణ్‌కుమార్

మంచిర్యాలటౌన్, సెప్టెంబర్ 28: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మతులు చేసే సిబ్బంది తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంటుందని విద్యుత్ శాఖ మంచిర్యాల జిల్లా ఎస్ఈ ఎన్ శ్రావణ్‌కుమార్ అన్నారు. శనివారం మంచిర్యాలలోని జడ్పీ హాలులో మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలకు సంబంధించిన ప్రభుత్వ, ప్రైవేట్ ఎస్పీఎం సెంటర్ల సిబ్బందికి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ వారితో నిర్వహించిన శిక్షణ తరగతుల కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డీఈలు, ఆపరేషన్ ఏడీఈలు, ఎంఆర్‌టీ ఏడీఈ, ఏఈలు పాల్గొన్నారు.

వనదర్శినిలో విద్యార్థులకు అవగాహన

మందమర్రి, సెప్టెంబర్ 28: వనదర్శిని కార్యక్రమంలో శనివారం సీసీసీ నస్పూర్‌కు చెందిన ఆదిత్య ఉన్నత పాఠశాల విద్యార్థులతో లక్షెట్టిపేట అటవీ అధికారులు క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బొక్కలగుట్ట అటవీ ప్రాంతాన్ని సందర్శించారు. అటవీ శాఖ లక్షెట్టిపేట రేంజ్ అధికారి సుభాష్ విద్యార్థులకు అడవిలోని వృక్షాలు, వన్య మృగాలు, గడ్డి జాతులు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం గాంధారి ఖిల్లాను సందర్శించి పురాతన శిలాజాలను, నిర్మాణాలను పరిశీలించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి అహ్మద్, బీట్ ఆఫీసర్ రత్నసింధు, సిబ్బంది, పాఠశాల కరస్పాండెంట్ సత్తయ్య, ప్రిన్సిపల్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

తార్కికంగా ఆలోచించాలి

- మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య

సైన్స్ ల్యాబ్‌లో విద్యార్థుల ప్రదర్శనను తిలకిస్తున్న డీఈవో యాదయ్య

జైపూర్, సెప్టెంబర్ 28: విభిన్న తార్కిక ఆలోచనలతోనే విద్యార్థులు శాస్త్రవేత్తలు తయారవుతారని జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అటల్ టింకర్ ల్యాబ్ ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థులు ల్యాబ్‌లో ప్రదర్శనను చూసి అభినందించారు. ఇలాంటి సైన్స్ సంబంధించిన తార్కిక ఆలోచన ద్వారానే శాస్త్రవేత్తలు తయారవుతారని, ఇందుకు ఇలాంటి ల్యాబ్‌లు ఎంతగానో దోహదపడుతాయని పేర్కొన్నారు. జిల్లాలో ల్యాబ్‌లు 8 మాత్రమే ఉన్నాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్‌ఫెయిర్ అధికారి మధుబాబు, జిల్లా కోఆర్డినేటర్ చౌదరి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మద్దుల సునీత, ఎంఈవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు మాధుర్య, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభ్యాసనా సామర్థ్యాలు పెంపొందించాలి

తిర్యాణి, సెప్టెంబర్ 28: విద్యార్థుల్లో కనీస అభ్యర్థ సామార్థ్యాన్ని పెంపొందించాలని మండల విద్యాధికారి అంజయ్య పేర్కొన్నారు. శనివారం మండలంలోని తలాండి, బోర్దం, కోయ తలాండి, బోయేగాం తదితర పాఠశాలలను శనివారం సందర్శించారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించి సలహా, సూచనలు చేశారు. నేషనల్ అచ్చివ్‌మెంట్ పరీక్షల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని, విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చూడాలని, యుడైస్ ప్రక్రియను కచ్చితత్వంతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు అన్నారు.

వ్యభిచార గృహంపై దాడి

ఇద్దరు నిందితుల అరెస్ట్

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 28: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సంతోష్‌నగర్, సాయికుంట కాలనీలో వ్యభిచార గృహంపై దాడి చేసి ఇద్దరి నిందితులను అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల టాస్క్‌ఫోర్స్ సీఐ రాజ్‌కుమార్, ఎస్ఐ ఉపేందర్ తెలిపారు. సాయికుంట ఏరియాలో ఓ ఇల్లును అద్దెకు తీసుకొని వ్యభిచారం నిర్వహిస్తున్నారని సమచారం మేరకు మంచిర్యాల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారఉ. నిర్వాహకుడు సాయికుంటకు చెందిన తోట రవీందర్, విటుడు సీతారాంపల్లికి చెందిన బోలేం శ్రీకాంత్‌ను అరెస్ట్ చేసి మంచిర్యాల పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు పేర్కొన్నారు. పట్టుబడిన మహిళను సఖీ కేంద్రానికి తరలించినట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

యువకుడి మృతికి కారణమైన ఆర్ఎంపీ అరెస్ట్

నిందితుడి అరెస్ట్ చూపుతున్న సీఐ నరేందర్

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 28: దండేపల్లి మండలం కొత్తకొమ్ముగూడేనికి చెందిన బత్తుల మధూకర్(26) మృతికి కారణమైన కన్నేపల్లికి చెందిన ఆర్ఎంపీ బొడ్డు శ్రీనివాస్‌ను అరెస్టు చేసినట్లు లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో సీఐ మాట్లాడుతూ మధూకర్‌కు ఈ నెల 18న జ్వరం రావడంతో కుటుంబ సభ్యులు ఏదైనా దవాఖానకు తీసుకెళ్లేందుకు సిద్ధమై బొడ్డు శ్రీనివాస్‌ను సలహా కోరడంతో తాను ఎక్కడికి వెళ్లకుండా అడ్డుకుని తనకు ఎలాంటి అర్హత లేకున్నా తానే వైద్యం చేస్తానని చెప్పి వైద్యం చేయడంతో అది వికటించింది. వెంటనే కుటుంబ సభ్యులు మధూకర్‌ను మంచిర్యాల దవాఖానకు తరలించి అక్కడి వైద్యుల సూచన మేరకు సికింద్రాబాద్ యశోద దవాఖానకు పంపించగా అక్కడి వైద్యులు బ్రెయిన్ డెడ్ అయిందని నిర్ధారించారు. చికిత్స పొందుతూ ఈ నెల 24న మృతి చెందాడు. మృతుడి తండ్రి రాజలింగయ్య ఫిర్యాదు మేరకు లక్షెట్టిపేట ఎస్ఐ సతీశ్ కేసు నమోదు చేసి నిందితుడైన బొడ్డు శ్రీనివాస్‌ను కోర్టుకు రిమాండ్‌కు పంపించారు.

గ్యాస్ సబ్సిడీ పత్రాలు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

జైపూర్, సెప్టెంబర్ 28: జైపూర్ మండల పరిషత్ కార్యాలయంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు శనివారం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందించారు. అనంతరం సీఎం రిలీఫ్‌ఫండ్ లబ్ధిదారులకు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో బాపు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చెన్నూర్, సెప్టెంబర్ 28: చెన్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి శనివారం లబ్ధిదారులకు మహాలక్ష్మి పథకం ధ్రువీకరణ పత్రాలను, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. తమ ఇండ్లు కూల్చవద్దని కుమ్మరికుంట వద్ద సర్వే నంబర్ 840లో ఇండ్లు నిర్మించుకున్న వారు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్, పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

అమరవాదిలో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

మందమర్రి, సెప్టెంబర్ 28: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమరవాది గ్రామంలో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్, నాయకులతో కలిసి మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురు సమస్యలను విన్నవించారు.

సబ్సిడీ ప్రొసీడింగ్స్ పంపిణీ

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 28: గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ ప్రొసిడింగ్‌లను రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు కౌన్సిలర్లు, నాయకులు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆరిఫ్, కౌన్సిలర్లు సాయిని సుధాకర్, రాందేని వెంకటేశ్, ఉమాదేవి, సురేశ్ నాయక్, మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

కాసిపేటలో..

కాసిపేట, సెప్టెంబర్ 28 : కాసిపేట మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రత్నం ప్రదీప్, నాయకులతో కలిసి అందజేశారు.

ఎల్వోసీ అందజేత

దండేపల్లి, సెప్టెంబర్28: దండేపల్లి మండలంలోని కొత్తమామిడిపెల్లికి చెందిన కొత్త పెల్లి లింగన్న అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతుండడంతో రూ.2.50లక్షల ఎల్వోసీని వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గడ్డం త్రిమూర్తి ఉన్నారు.

సీజ్ చేసిన ఇసుక తరలింపును అడ్డుకున్న యువకులు

నెన్నెల, సెప్టెంబర్28: రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన ఇసుకను తరలించకుండా కొందరు యువకులు ట్రాక్టర్లను అడ్డుకున్నారు. మైలారం గ్రామంలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిల్వ చేసిన ఇసుకను రెండు రోజుల కిందట రెవెన్యూ అధికారులు దాడులు చేసి సీజ్ చేసి మైనింగ్ అధికారులకు అప్పగించారు. సీజ్ చేసిన ఇసుకను మైనింగ్ అధికారులు శనివారం మధ్యాహ్నం ఆన్ లైన్ ద్వారా బుక్ చేసుకున్న వారికి సరఫరా చేసేందుకు ట్రాక్టర్లను పంపించారు. ఇసుకను లోడింగ్ చేస్తుంటే మైలారం, గొల్లపల్లి గ్రామాలకు చెందిన కొందరు యవకులు అడ్డుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లతో గొడవకు దిగారు. మైనింగ్ ఎ